**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

మంగళ వారం

31. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-91

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :

గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# దాడి చేయడం హేయమైన చర్య

నిత్యవసర ధరలు తగ్గించాలని ఆప్ తెలంగాణ పార్టీ ధర్నా • ఆప్ నేతలపై బీజేపి మూకల దాడి • కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తిన ఇందిరా శోభన్




కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కాన్వాయిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న ఆప్ పార్టీ తెలంగాణ సెర్చ్ కమిటీ చైర్‌పర్సన్ ఇందిరాశోభన్, పార్టీ నాయకులు

**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెర్చ్ కమిటీ పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పెరుగుతున్న అధిక ధరల వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకముగా ఆమ్ ఆద్మీ పార్టీ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం కన్వీనర్ మహమ్మద్ మాజిద్ ఆద్వర్యంలో, సెర్చ్ కమిటీ చైర్పర్సన్ ఇందిరా శోభన్ నాయకత్వంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు వినతి పత్రం సమర్పించారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చెయ్యాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాధ్యత కనుక కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకుడు కిషన్ రెడ్డి కలెక్టరు ఆఫీస్‌లో ఉన్నారని తెలిసి వారికి కూడా వినతి పత్రాన్ని ఇవ్వడానికి ప్రయత్నించినా వారు తమ కాన్వాయ్ ఆపకుండా వెలుతుండటంతో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ ఇందిరా శోభన్, నాయకులు, కార్యకర్తలు మంత్రి కాన్వాయ్‌ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అప్ నాయకులను పోలీసులు అడ్డుకుని నిర్బంధించారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి తెలంగాణ ప్రజల గొస వినడానికి కూడా సిద్ధంగా లేకపోవడము, తెలంగాణ రాష్ట్ర ప్రజల దురదృష్టం అని ఇందిరా శోభన్ అన్నారు, ఇంకా బిజెపి గుండాలు అప్రజాసామ్యముగా వ్యవర్తిస్తూ అప్ నేత ఇందిరా శోభన్ పై, ఆప్ నాయకుల పైన దాడి చేయడము హేయమైన చర్యగా అభివర్ణించారు. మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి స్థానిక ప్రజల ఘోష వినడం అటుంచి అప్ నాయకులపై దాడి చేయించడం దారుణమని ఇలాంటి వారు కేంద్ర మంత్రులుగా ఉండడము తెలంగాణ ప్రజల దురదృష్టకరమని అన్నారు. సంసార, కుటుంబ బాధ్యతలు నిత్యావసర సరుకుల ధరలు తెలియని వారు దేశాన్ని ఏలడం వల్ల భారతదేశ ప్రజల దురదృష్టకరమని అన్నారు. దాడి చేసిన బిజెపి నాయకులను వదిలేసి పోలీసులు ఇందిరా శోభన్‌ను, అప్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఇందిరా శోభన్ గారు మాట్లాడుతూ అధిక ధరల వలన సామాన్య ప్రజల కుటుంబాలు అర్ధికముగా చిద్రమై బజారున పడుతున్నవి. వంట నూనెల ధరలు గతములో వంద రూపాయల ధరకు దొరికేది ఇప్పుడు ఇంకా వందరూపాలు పెరిగి రెండు వందల రూపాయల పైనే అయినది, పప్పులు, చింతపండు బియ్యము, ఉప్పు బజారు ఏ నిత్యావసర వస్తువు ధరచూసిన రెట్టింపు ధర అయినది అసలే నిత్యావసర వస్తువుల అధిక ధరతో పేదలు, దిగువ మధ్యతరగతి,మధ్యతరగతి కుటుంబాల ప్రజలు మోయలేని భారముతో సతమవుతుంటే మరోపక్క గ్యాస్ బండ ధరలు పెంచి ప్రజలకు గుది బండ గా మార్చిన కేంద్ర ప్రభుత్వమని ఇందిరా శోభన్ అన్నారు. పెట్రోలు, డీజిల్, కిరోసిన్ లాంటి వస్తు రవాణాతో ముడి పడి ఉన్న ఇంధనాల ధరలు నియంత్రణ మార్కెట్ శక్తులకు వదిలివేసిన కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఇష్టానురీతీలో తమ లాభాలు ఇబ్బడి ముబ్బడిగా పెంచుకోవడం కోసం ధరలు పెంచుతున్న కార్పొరేటు కంపెనీలతో జత కట్టిన ప్రభుత్వాలు తమ ఆదాయాలు పెంచుకునే పని పడడము వల్ల ప్రజలకు ఆదాయాలు లేక పేదలుగా మారినారని ఇందిరా శోభన్ విమర్శించారు. కరోనా కాలము వల్ల ఉద్యోగాలు కోల్పోయి వృత్తులు, చిన్న పెద్ద వ్యాపారాలు తేడా లేకుండా బందు అయి ప్రజల ఆదాయ మార్గాలు వరుసగా మూసుకుపోయి ఇక్కట్ల పాలు పడుతుంటే ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలు జాలి లేకుండా కార్పొరేటు అనుకూల విధనాలు చేసుకుంటు సంపన్నులు ఇంకా సంపన్నులుగా మారుతు సంపద పోగు చేసుకోవడానికి దోహద పడుతు పేదలను ఇంకా పేదలుగా మారడానికి కారణమవుతున్నాయని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల తరపున పోరాడుతుంది మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రము ప్రజలపై భాధ్యత ఉన్న వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు , ఇంధనాల ధరలు, గ్యాస్ సిలిండర్ల ధరలు తంగించి తమ చిత్త శుద్ధిని చాటుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్య ప్రజల పక్షాన పోరాటము ఉధృతము చేస్తామని ఇందిరా శోభన్ అన్నారు. హైదరాబాద్ లోక్ సభ కన్వీనర్

2వ

# నా హత్యకు రేవంత్ రెడ్డి కుట్ర

- రెడ్ల సింహగర్జనలో ప్రణాళిక మేరకే దాడి
- దాడి చేసిన వారికి శిక్ష తప్పదన్న మంత్రి మల్లారెడ్డి
- ప్రభుత్వంపై వ్యతిరేకతోనే దాడి అన్న కాంగ్రెస్ నేత



**మేడ్చల్, మే 30 (అక్షర వెలుగు):** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన 'రెడ్ల సింహగర్జన' సభలో తెలంగాణ మంత్రి మల్లారెడ్డి పై రెడ్డి కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయంలో రేవంత్రెడ్డి కుట్ర ఉందని మంత్రి ఆరోపించారు. మల్లారెడ్డి తన ప్రసంగంలో పదే పదే సీఎం కేసీఆర్‌ను, టీఆర్ఎస్‌ను పొగుడుతూ మాట్లాడటం పై మండిపడ్డ జనాలు.. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు.. ప్రసంగం మధ్యలో ఆపేసి వెళ్తున్న ఆయన వాహనంపై చెప్పులు, కుర్చీలు, వాటర్ బాటిళ్లతో దాడి చేశారు. దీంతో సభలో ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటనపై మంత్రి.. ఉదయం మాట్లాడుతూ.. ఇదంతా పిసిసి చీఫ్ రేవంత్ కుట్ర అన్నారు. తనను హత్య చేసేందుకు కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి కుట్ర చేశారు. ప్రభుత్వం తరపున రెడ్డి గర్జన సభకు వెళ్లిన తనపై దాడి చేశారు. రేవంత్ కుట్రలు బయటకు తీసి జైలుకు పంపుతాం. రేవంత్ అసలు బాగోతం మూడో ఎపిసోడ్‌లో వివరిస్తాను. రేవంత్ వ్యవహారశైలి మా పార్టీ, ప్రభుత్వం గమనిస్తోంది. రెడ్ల ముసుగులో రేవంత్ రాజకీయ పంచాయితీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్కడే రెడ్డా?.. మేము రెడ్లం కాదా?. నాకు ప్రజాదరణ వస్తుందని రేవంత్ ఓర్వలేకపోతున్నారు. రేవంత్ బ్లాక్ మెయిలింగ్ బయటపెట్టినందుకే నాపై దాడి చేశానిప దాడికి పాల్పడిన ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మల్లారెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి కొంతమంది రెడ్ల ముసుగులో గుండాలను పంపి తనను చంపాలని ప్రయత్నం చేశారని చెప్పుకొచ్చారు. అమెరికాలో ఉండి పక్క ప్లాన్ ప్రకారమే ఇదంతా రేవంత్ రెడ్డి చేయించారు. ఇది రాజకీయ పంచాయితీ. గతంలో నన్ను బ్లాక్ మెయిల్ చేసిండు.. పాత గొడవలను మనసులో పెట్టుకొని ఇదంతా చేస్తున్నాడు. నిన్న నాపై కావాలనే కొందరు దాడికి పాల్పడ్డారు. 2018 ఎన్నికల్లో రెడ్డి కార్పొరేషన్

2వ

# భరోసాగా నిలిచిన కేంద్ర ప్రభుత్వం

- కోవిడ్‌తో అనాథలైన పిల్లలకు చేయూత
- పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ శ్రీకారం
- పిల్లలకుచదువు,ఆరోగ్యం,ఉన్నత విద్య కోసం ఆర్థిక చేయూత
- కరోనాతో అనాథలైన పిల్లలకు భారతావని అండగా ఉంటుందన్న ప్రధాని




**న్యూఢిల్లీ, మే 30 (అక్షర వెలుగు):** కొవిడ్ కారణంగా అనాథలైన పిల్లలకు సాయం అందించే పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని, దేశంలోని ప్రతి ఒక్కరు వారితోనే ఉన్నారనే భరోసాను కల్పిస్తుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు పూర్తయిన సందర్భంగా కరోనా మహమ్మారితో అనాథలైన పిల్లలకు చేయూత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్' పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయిచింది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వీడియా కాన్ఫరెన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పథక ప్రయోజనాలను వెల్లడించారు. అమ్మానాన్నలను కోల్పోయిన పిల్లలకు.. ఆప్యాయత, వాళ్లు లేరనే లోటు పూడ్చలేనిదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అయినా భరత మాత మీ వెంట ఉందంటూ పిల్లలకు భరోసా ఇచ్చారు. కరోనా మహమ్మారితో అనాథలైన పిల్లలకు చేయూత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్' పథకం అమలు చేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో.. సోమవారం పథక ప్రయోజనాలను ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు ఉపకార వేతనాలతో పాటు పీఎం కేర్స్ పాస్ బుక్, ఆయుష్మాన్ భారత్, జన్ ఆరోగ్య యోజన హెల్త్ కార్డులను పంపిణీ చేస్తారు. లబ్ధిదారులకు ఐదు లక్షల వరకు అవసరమయ్యే వైద్య ఖర్చులను కేంద్రమే భరిస్తుంది. పీఎం కేర్స్ ఫండ్.. కరోనా టైంలో ఆస్పత్రుల సన్నద్ధత, వెంటిలేటర్ల కొనుగోలు, ఆక్సిజన్ ప్లాంట్‌ల ఏర్పాటుకు తోడ్పింది. తద్వారానే ఎన్నో ప్రాణాలు నిలిచాయి. అయినా దురదృష్టవశాత్తూ కొందరిని దేశం కోల్పోయింది. కరోనాతో చనిపోయిన వాళ్ల బిడ్డలకు తోడ్పాటుగా, వాళ్ల భవిష్యత్తుకు అండగా నిలిచేందుకే పీఎం కేర్స్ ఫండ్ ఇప్పుడు ఉపయోగ పడుతోందని అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మీ తల్లిదండ్రుల ప్రేమను ఏ ప్రయత్నం భర్తీ చేయక పోవచ్చు. అండగా భరతమాత మీ వెంటే ఉంటుంది. పీఎం కేర్స్ ద్వారా ఈ దేశం మీ ప్రయోజనాలను నెరవేరుస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తో, సంస్థో లేదంటే ఈ ప్రభుత్వం చేసే ప్రయత్నం మాత్రమే కాదు.. పీఎం కేర్స్‌లో కోట్ల మంది ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును విరాళంగా ఇచ్చారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 2014కి ముందు దేశంలో వారసత్వం రాజ్యమేలేదని, ఎక్కడ చూసినా కుంభకోణాలే కనిపించేవని, అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితులు ఉండవని, దేశం కొత్త శిఖరాలను చేరుకుంటోందని మోదీ అన్నారు. ఈరోజు మా ప్రభుత్వం ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. దేశ విశ్వాసం, దేశ ప్రజల విశ్వాసం ఎంతగానో పెరిగింది. కానీ 2014 ముందు పరిస్థితి వేరేలా ఉండేది. ఎక్కడ చూసినా అవినీతి, వేల కోట్ల కుంభకోణాలే కనిపించేవి. వారసత్వం రాజ్యమేలేది. దేశమంతా ఉగ్రవాదం వ్యాప్తి చెంది ఉండేది. వీటన్నిటితో దేశం అతలాకుతలమైంది. కానీ గడిచిన ఎనిమిదేళ్లుగా దేశం పురోగతి సాధిస్తోంది. బహుశా దీన్ని ముందుగా ఎవరూ ఊహించి ఉండరు. ఈరోజు దేశఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. ప్రపంచ వేదికలపై భారత్ శక్తివంతంగా కనిపిస్తోందని మోదీ అన్నారు. కరోనా కారణంగా తల్లిందడ్రులు, సంరక్షకులను కోల్పోయిన చిన్నారులకు పీఎం కేర్స్ పథకం కింద సాయం అందజేస్తారు. ఇది అనాథలైన పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. కొవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన వారి పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో తనకు తెలుసునని.. వారి కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కొందరికి ఉన్నత విద్య కోసం విద్యా రుణాలు అవసరమవుతాయి. దానికి సైతం పీఎం కేర్స్ సాయపడుతుంది. అలాంటి వారికి రోజువారీ ఖర్చుల కోసం ఇతర పథకాల ద్వారా నెలకు రూ. 4వేలు అందిస్తున్నాం. ఒక ప్రధానిగా కాకుండా కుటుంబ సభ్యుడిగా పిల్లలతో మాట్లాడుతున్నా. ఈరోజు పిల్లల మధ్య ఉన్నందుకు చాలా రిలీఫ్‌గా ఉన్నా. దేశంలోని ప్రతిఒక్కరు వారితో ఉన్నారనే భరోసాను ఇది కల్పిస్తోంది. అనాథలైన చిన్నారులు పాఠశాల విద్యను పూర్తి చేసుకున్న తర్వాత ఎక్కువ డబ్బు అవసరమవుతుంది. 18-23 ఏళ్ల వారికి ప్రతినెల స్టైఫండ్ అందుతుంది. వారు 23 ఏళ్ల వయసుకు చేరుకున్న తర్వాత రూ. 10 లక్షలు వస్తాయి. పీఎం కేర్స్ ద్వారా ఆయుష్మాన్ హెల్త్ కార్డు అందిస్తాం. దాని ద్వారా

2వ

# హెచ్‌ఎండిఏ లే ఔట్ కు నేడు నోటిఫికేషన్

**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** నగర శివారులోని హైదరాబాద్-నాగార్జున్‌సాగర్ రోడ్డు వెంట తుర్కయాంజల్ లో 9.5 ఎకరాల్లో హెచ్‌ఎండీఏ లేఅవుట్ చేసింది. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన ఈ లేఅవుట్‌లో కేవలం 34 ప్లాట్లు మాత్రమే ఉన్నాయి. బిల్డర్లు, డెవల్‌పమెంట్ సంస్థలు, వివిధ కంపెనీలు కొనుగోలు చేసేందుకు వీలుగా ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 600 చ.గజాల నుంచి 1060 చ.గజాల వరకు ఉండే విధంగా తీర్చిదిద్దారు. ఈ ప్లాట్లు విక్రయానికి మంగళవారం హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేయనుంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎంఎస్‌టీసీ ఈ కామర్స్ ఆన్‌లైన్‌లోనే ఈ-వేలం వేయనుంది. 34 ప్లాట్ల వేలం ద్వారా హెచ్‌ఎండీఏకు రూ. 120కోట్ల నుంచి రూ. 150కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా వద్దిరాజు ప్రమాణం

ప్రమాణం చేయించిన ఛైర్మన్ వెంకయ్య నాయుడు



**న్యూఢిల్లీ, మే 30 (అక్షర వెలుగు):** తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన టీఆర్ఎస్ నేత వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రవిచంద్రతో రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు ప్రమాణం చేయించారు. రవిచంద్ర తెలుగులో ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు కే కేశవరావు, లోక్‌సభా పక్షనేత నామా నాగేశ్వరరావు, మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,

2వ

# ముగిసిన టెన్త్ పరీక్షలు

ఇక స్పాట్ వాల్యువేషన్

**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** టెన్త్ స్పాట్ వాల్యువేషన్ మొదలయ్యింది. పరీక్షలుముగియడంతో పేపర్లు దిద్దే పనిలో అధికారులు ఉన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. రెండు సంవత్సరాలుగా కరోనాతో పరీక్షలు నిర్వహిం చకపోవడంతో ఈ సంవత్సరం ప్రత్యేకతను సంతరించు కున్నాయి. ఈ నెల 23వ తేదీన ప్రారంభమై శనివారం ఆరవ రోజు ముగిశాయి. కరోనాతో సిలబస్ పూర్తి కాక మార్చిలో జరుగాల్సిన పరీక్షలు మేలో జరిగాయి. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఉత్సాహంగా కనిపించారు. కేరింతలు కొడుతూ స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు, జ్యూస్ వంటివి సేవిస్తూ కొద్దిసేపు స్నేహితులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. హాస్టల్ విద్యార్థులు పుస్తకాలు, బ్యాగులను సర్దుకొని బస్టాండ్‌కు చేరుకోవడంతో బస్టాండ్ కిటకిటలాడింది. గతంలో ఆరు సబ్జెక్టులలో హిందీ మినహా మిగతా అన్ని సబ్జెక్టులను రెండు పేపర్లుగా

2వ

# కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు

**సిరిసిల్ల, మే 30 (అక్షర వెలుగు):** ధాన్యం కొనుగోలు ప్రారంభించినా రవాణా లేక కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికే సిరిసిల్ల, కోనరావుపేట, చందుర్తి, గంభీరావుపేట, ముస్తాబాద్, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, తంగళ్లపల్లి, రుద్రంగి మండలాల్లో అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయి నష్టపోయారు. జిల్లాలో యాసంగిలో 1.44 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు

2వ

# వచ్చేది బిజెపి ప్రభుత్వమే

డబుల్ ఇంజిన్‌తోనే గ్రోత్

**నిజామాబాద్, మే 30 (అక్షర వెలుగు):** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఏర్పడేది బీజేపీ ప్రభుత్వమేనని, రాష్ట్ర ప్రజలు డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండెల లక్ష్మీనారాయణ అన్నారు. జూన్ 2 నుంచి 14వ తేదీ వరకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. అదే సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబం ప్రజా ధనాన్ని కొల్లగొట్టి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు

2వ

# సంపాదకీయం


## ఎనిమిదేళ్ల పాలనలో ఏమున్నది గర్వకారణం ?

దేశంలో ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారింది. కేంద్రంతో పాటు,రాష్ట్రాలు కూడా ఖజానా ఖాళీ చేస్తున్నా.. ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. పప్పు పందేరాలకు నిధులు వెచ్చిస్తున్నారు. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోణంలో నిధులు వెచ్చిస్తున్నారు. ప్రజలకోసం అన్న నినాదంతో డబ్బు వృధా చేస్తున్నారు. నీళ్లలా ఖర్చు పెడుతున్నారు. ఈ ఏడాది మే 26తో ప్రధానిగా నరేంద్రమోడీ ఎనిమిదేళ్ల పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్నారు. ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్...ఆ తర్వాత తన పాలనతో జనానికి చుక్కలు చూపెడుతోంది. ఇప్పటికీ ప్రజా సంక్షేమం, పాలన గురించి పెద్ద పెద్ద మాటలతో దురిడీ కొట్టిస్తున్నారు. తలదించుకునే పని ఈ ఎనిమిదేండ్లలో ఒక్కటి కూడా చేయలేదని ప్రధాని బుకాయించారు. నిరుద్యోగం, అధికధరలు, ఉపాధి సమస్యలతో దేశం సతమతమవుతోన్నా పరిశీలన చేయడం లేదు. ప్రజల్లో అసంతృప్తి పతాకస్థాయికి చేరుకుంది. వీటిని పరిష్కరించే సత్తాలేక, ఆలోచన చేయలేక..బిజెపి నాయకులు వివిధ రాష్ట్రాల్లో అధికారం లక్ష్యంగా దుందుడుకు చర్యలకు పాల్ప డుతున్నారు. లాక్‌డౌన్ కారణంగా ఎన్నో కోట్లమంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. జీవనోపాధి గల్లంతైంది. మూడు నెలలకుపైగా ఏకపక్షంగా విధించిన లాక్‌డౌన్‌తో ఆర్థిక వ్యవస్థ కకావికలమైంది. చిన్న చిన్న వ్యాపారాలు, సంస్థలు మూతపడ్డాయి. అవి ఇప్పటికీ పూర్తిస్థాయిలో తేరుకోలేదు. ఏ ఒక్క కేంద్ర పథకం ప్రజలకు అక్కరకు రాలేదు. కేవలం 5 కిలోల గోధమ లేదా బియ్యం మంజూరు చేసి కేంద్రం చేతులుకు దులుపుకుంది. మరోవైపు సబ్సిడీ సిలిండర్ ధరను రూ.550 నుంచి భారీగా పెంచి..రూ.1052కు చేర్చింది. సబ్సిడీకి ఎగనామం పెట్టింది. పెట్రోల్, డీజిల్ ధరల్ని భారీగా పెంచుతూ..పన్ను ఆదాయంతో కేంద్ర ఖజానా నిండింది, జనాల జేబులు గుల్లయ్యాయి. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ముతున్నారు. ఆదానీ, అంబానీలకు దేశంలోని ప్రముఖ సంస్థలను కట్టబడుతున్నారు. నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేళ్లు పూర్తయ్యాయి. ఈ ఎనిమిదేళ్ల కాలంలో మోడీ సర్కారు చేసిందేమిటి అన్న సందేహాలు కలుగక మానవు. కార్పొరేట్ కనుసన్నల్లో నిర్ణయాలు జరుగుతున్నాయి. బ్యాంకులకు రుణాల ఎగవేతదారులకు విదేశాలు స్వర్గధామంగా మారాయి. మోడీ ప్రభుత్వం ఈ ఎనిమిదేళ్ల కాలంలోరాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేసి, వాటిని తన చెప్పు చేతుల్లోకి తీసుకోవడానికి ప్రయత్నించింది.ఒక వ్యూహం ప్రకారం అనేక రంగాల్లో మోడీ ప్రభుత్వం వ్యతిరేక దిశలో చర్యలు తీసుకుంటూ తప్పుడు సమాచారం చేరవేస్తోంది. భవిష్యత్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధికి అవకాశాలు లేవు. చిన్నాచితకపరిశ్రమలు మూతపడ్డాయి. ధరాఘాతం దెబ్బకొడుతోంది. కేంద్రంలో 10 లక్షల ద్యోగ ఖాళీలు ఉన్నా మోడీ సర్కార్ భర్తీ చేయటం లేదు. ఇది పక్కకు పెట్టి, ఉపాధి కల్పన మెరుగుపడుతుందని కార్పొరేట్ వర్గాలుకు భారీ ఎత్తున పన్ను ప్రయోజనాలు, మినహాయింపులు ఇచ్చింది. అయినా ప్రయివేటు రంగంలో ఉపాధి కల్పన దారుణంగా పడిపోయింది. కేంద్రం నుంచి పొందిన పన్ను ప్రయోజనాలు, మినహాయింపులతో బడా కార్పొరేట్ సంస్థలు వేల కోట్ల లాభాలు మూటగట్టుకుంటున్నాయి. మోడీ సర్కార్ ఎంచుకున్న తప్పుడు ఆర్థిక విధానానికి దేశంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. కార్మిక హక్కుల్ని కాలరాస్తూ చట్టాల్ని మార్చింది. లేబర్ కోడ్‌లను తీసుకొచ్చింది. దాంతో ప్రయివేటు రంగంలో యాజమాన్యాలు ఇష్టమున్నట్టు వ్యవహరిస్తున్నాయి. ఎంతో మంది ఉపాధి కోల్పోవడానికి, ఆదాయం పడిపోవడానికి లేబర్ కోడ్‌లే కారణం అని కార్మికరంగ ప్రముఖులు ఆందోళన చెందుతున్నారు. కార్మికులకు స్థిరమైన ఆదాయం లేక..కొనుగోలు శక్తి కోల్పోయారు. ఇదంతా ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరోనాను నియంత్రించడంలోనూ, ప్రజల జీవనోపాధికి గండి పడకుండా చూడటంలోనూ మోడీ ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందింది. ఉచితంగా సార్వత్రిక వ్యాక్సినేషన్‌ను చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దేశంలో ఇప్పటికీ ఈ దిశలో కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం కాలేదు. కానీ, మోడీ ప్రభుత్వం దేశంలో ఇదే మొట్టమొదటి వ్యాక్సినేషన్ కార్యక్రమం అయినట్టు, అది కూడా ప్రజలందరికి ఉచితం అన్న తరహాలో ప్రచారం చేసుకుంది. నిజానికి పోలియోతో పాటు అనేక వ్యాధులకు గత ప్రభుత్వాలు ప్రజలందరికీ ఉచితంగా అందించాయి. ఈ విషయాన్ని మోడీ ప్రభుత్వం ఉద్ధేశ్యపూర్వకంగా మరుగున పరిచింది. బిజెపి అధినాయకుల దృష్టిలో ఇదంతా మంచి పాలనగా కనపడటంతో వారు పదేపదే ఇదే విషయాలను ప్రస్తావి స్తున్నారు. అధిక ధరలు, నిరుద్యోగం దేశాన్ని చుట్టుముట్టాయి. మరోవైపు ద్రవ్యోల్బణం 15శాతం దాటింది. దాంతో ప్రజల చేతులో ఉన్న కొద్ది పాటి నగదుతో ఏది కొనలేని పరిస్థితి ఏర్పడింది. దేశంలో ఇంత దారుణమైన పరిస్థితి ఉంటే బిజెపి నాయకులు 'సుహాసన్' అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. సేవా, సుహాసన్, గరీబ్‌కల్యాణ్ నినాదంతో బిజెపి ప్రచారం మొదలుపెట్టింది. మోడీ సర్కార్ 8 ఏళ్ల పాలనపై వేడుకలు జరపాలని బిజెపి అధినాయకత్వం తమ కార్యకర్తలకు పిలుపునిచ్చింది. ఎన్నికల వ్యూహాన్ని అమలు జేయటంపై ప్రధాని మోడీ, అమిత్ షా సహా అధికార బిజెపి నాయకులంతా బిజీ బిజీగా గడుపుతున్నారని వారికార్యక్రమాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రజా సమస్యలు పరిష్కరించే ఆసక్తి వారికి లేదని విపక్షపార్టీలు విమర్శిస్తున్నా పట్టింపు లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా మోడీ ప్రభుత్వం తనను విమర్శించే వారిపై తీవ్ర స్థాయిలో విషం చిమ్మడంతో పాటు, వారిపై పెద్ద ఎత్తున దాడులకు దిగుతోంది. ఈ తరహా చర్యల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెదవి విప్పడానికి కూడా భయపడే స్థితికి సాధారణ ప్రజలను తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తోంది. మేధావులు, రచయితలు, కవులు, యూనివర్శిటీ విద్యార్థులు, వామపక్షాల కార్యకర్తలను ఈ ఎనిమిదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుంది. పత్రికాస్వేచ్ఛలో దేశం ర్యాంకు గతంలో ఎన్నడూ లేని స్థాయికి పడిపో యింది. ఇదే విధానాలను ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయి. ప్రజా ఉద్యమాలను అణిచివేయడం, తాము చేసిందే గొప్ప పని అన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. విపక్షాల గొంతు నొక్కడంలో బిజెపితో పాటు టిఆర్‌ఎస్, వైసిపిలు పోటీపడుతున్నాయి. ఈ తరహా రాజకీయాలు పోవాలి. ప్రజాస్వామ్య బద్దమైన పాలనకు ముందుకు రావాలి. లేకుంటే ప్రజలే దీనిని వ్యతిరేకించే స్థాయికి తీసుకుని రావడం సరికాదు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ఎండలతో పాటు పెరిగిన కూరగాయల ధరలు

## మంటపుట్టిస్తున్న ధరలతో సామాన్యుల ఆందోళన



**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** కూరగాయల ధరలు మళ్లీ పెరిగిపోతున్నాయి. గత కొంత కాలంగా దిగొచ్చాయనుకున్నా..ఎండల మంటతో పాటు ధరలు కూడా మండుతున్నాయి. ఎండలు పెరిగినట్టే మళ్లీ ధరలు పెరుగుతున్నాయి. ధరల పెరుగుదలను చూసి విని యోగదారులు బెంబెలెత్తిపోతున్నారు. టమాటాలు వందకు కిలో చేరుకుంది. సాధారణంగా ఎండాకాలంలో దిగుబడి తక్కువగా ఉండడంతో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలం ఆరంభంలో ధరలు ఎక్కువగా ఉంటాయి. ఆ తరువాత తగ్గుతూ వసాయి. ఈ ఏడాది మాత్రం ధరలు కాస్త తగ్గుతూ పెరుగుతూ ఉన్నాయి. మునుపెన్నడూ లేని విధంగా అన్నికూడరగాయల ధరలు వందకు తక్కువగా లేవు. బీన్స్ ధర రెండు వదంలకు చేరుకుంది. వంకాయలు గతంలో రూ.120 ధర పలకడం విశేషం. ఇప్పుడు ఆ స్థానం టమాటాలు భర్తీ చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు కిలో రూ.10 కూడా పలకని నాటు టమాటాలు.. సీజన్ ముగియడంతో చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి వస్తున్న టమాటాలకు బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. దాదాపు అన్ని కాలాల్లోనూ టమాటాలను వినియోగదారులు కూరల్లో వినియోగిస్తున్నారు. వీటికి నిత్యం డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం టమాటాల ధర 100లు పలుకుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో వాటి ధరను చూసి వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో పండే నాటు కొత్తిమీర సీజన్ ముగియడంతో బెంగళూరు నుంచి వచ్చే హైబ్రీడ్ కొత్తిమీరనే వినియోగదారులు వాడుతున్నారు. ప్రస్తుతం కొత్తమీర ధర కూడా బాగానే ఉంది. కేజీ రూ. 120 వరకూ విక్రయిస్తున్నారు. మిలిగిన కూరగాయల ధరలు సైతం వందకు తక్కువగా పలకడం లేదు. సోరకాయ ఒక్కటి 60 పలుకుతున్నాయి. ఈ ధరలను చూసి సామాన్యుల నుంచి మధ్యతరగతి వరకు అంతా ఆందోళన చెందుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయోయని ఆశగా ఎదురు చూస్తున్నారు. రైతు బజార్‌లో అయితే ధరలు కాస్త అటూ ఇటూగా ఉన్నాయి. ఆకు కూరలు కట్ట రూ. 15ల వరకూ విక్రయిస్తున్నారు. దీంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. టమామాలు అయితే దళారుల నుంచి చేతుల మారితే మాత్రం ధర అమాంతం పెరిగిపోతోంది.టమాటా నిన్నటి వరకూ మనం పండించాం. రూ.10లకు కొన్నారు.. ఇప్పుడు ఎక్కడి నుంచో దిగుమతి చేసుకుని రూ.100కు విక్రయిస్తున్నారు. ఏం మాయో అర్థం కావడంలేదు.. పండించే రైతుకు గిట్టుబాటు ధర కష్టమవుతోంది.


# భరోసాగా నిలిచిన కేంద్ర ప్రభుత్వం




(మొదటి పేజీ తరువాయి..)రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2020 మార్చి 11 నుంచి 2022 ఫిబ్రవరి 28 మధ్యలో తల్లిదండ్రులు, చట్టబద్ధమైన సంరక్షకులు, దత్తత తల్లిదండ్రులు లేదా ఏకైక ఆధారంగా ఉన్న తల్లినో, తండ్రినో కోల్పోయిన పిల్లలకు ఉపకారవేతనాలు, పీఎం కేర్స్ పాస్ పుస్తకాలు, ఆయుష్మాన్ భారత్ వైద్య బీమా కార్డును అందించ నున్నారు. ఈ పథకంలో భాగంగా.. పిల్లలకు 18 ఏళ్లు నిండేసరికి వారి పేరిట రూ.10 లక్షల సొమ్ము ఉండేలా డిపాజిట్ చేస్తారు. 18 నుంచి 23 ఏళ్ల వయసు వరకు ఆ డిపాజిట్‌పై వడ్డీని వారికి ఆర్థిక సాయంగా అందిస్తారు. 23 ఏళ్లు నిండిన తర్వాత పూర్తిగా రూ.10 లక్షలు లబ్దిదారులకు ఇచ్చేస్తారు. అర్హులైన పిల్లలు తమ పేర్లు నమోదు చేసుకునేందుకు పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పేరుతో ఒక పోర్టల్ ప్రారంభించారు. పేర్ల నమోదు దగ్గర నుంచి దరఖాస్తుల ఆమోద ప్రక్రియ, సాయం అందించటం వరకు అన్నీ ఈ పోర్టల్ ద్వారా మాత్రమే సాగుతాయి.

# జీవితమంతా భవిష్యత్ కోసమే! (ఆధ్యాత్మికచింతన)

వర్తమానాన్ని గుర్తించే మనిషిని భవిష్యత్తు ఒక స్వర్ణసౌధంలా ఆకర్షిస్తుంది. గతంలోనూ వర్తమానంలోనూ చూడని అద్భుత విజయాలను అందించే రాజమార్గం భవిష్యత్తు. ఏ మనిషి అయినా జీవించేది భవిష్యత్తు కోసమే. భవిష్యత్తులో అన్నీ సాధించాలని తపిస్తాడు మనిషి. భవిష్యత్తు కోసం ఎంతో సాధన చేస్తాడు. నిరంతర శోధనలతో బంగారు బాటలు వేస్తాడు. వార్ధక్య దశలో చింతలు ఉండరాదని భావించే మనిషికి యౌవనం సాధనకు నెలవు అవుతుంది. భవిష్యత్తు అగమ్యగోచరం కాదు అనన్య శోభామయంగా నిలవాలనుకుంటాడు మనిషి. 'జీవేమ శరదశ్శతమ్' (నూరేళ్లూ బతకాలి), 'నందామ శరదశ్శతమ్'(నూరేళ్లూ ఆనందించాలి), 'అజీతాః స్యామ శరదశ్శతమ్'(నూరేళ్లూ విజయాలను సాధిస్తూనే ఉండాలి) అనే వేదవాక్కులు మనిషిలోని ఆశావాదానికి అనువాదాలైన రుక్కులేకాలం ఎవరితోనూ మాట్లాడదు. ఎవరినీ ఏమీ అడగదు. ఏమీ చెప్పదు. అన్నింటినీ చూస్తున్న 'అంతర్యామి లా ఎప్పడూ నిలిచిపోతుంది. ఎంతటి మహనీయ గాథలైనా, ఎందరు మహానుభావులైనా కాలం ఒడిలోకి చేరిపోవలసిందే! తిథులు, వారాలు, పక్షాలు, మాసాలు, సంవత్సరాలు మారిపోతూ కాలగమనాన్ని మనిషికి గుర్తుచేస్తాయి. కాలానికి అందరూ సమానమే. రాగద్వేషాలు లేని పరమాత్మ- కాలం. అనంతం, అవేద్యం, అశోధ్యం... కాలం! కాల లీలను జీవన వికాసహేలగా, ఆనందశాలగా, మందార సుమమాలగా ధరించడమే మానవ కర్తవ్యం.



# రాజ్యసభ సభ్యుడిగా వద్దిరాజు ప్రమాణం




(మొదటి పేజీ తరువాయి..)మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎమ్మెల్సీలు బండ ప్రకాశ్ ముదిరాజ్, తాత మధు హాజరయ్యారు. టీఆర్ఎస్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన బండ ప్రకాశ్ రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానంలో రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.

# ముగిసిన టెన్త్ పరీక్షలు

## ఇక స్పాట్ వాల్యువేషన్

(మొదటి పేజీ తరువాయి..)ఉండేది. అన్ని సబ్జెక్టులకు ఒకే పేపర్ చొప్పున ఆరు పరీక్షలు నిర్వహించారు. చివరి రోజు సాంఘికశాస్త్రం పరీక్షతో పరీక్షలు ముగిసాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడా కాపీయింగ్ జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఉత్సాహంగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. మండుతున్న ఎండలను చూసి భయాం దోళనకు గురయ్యారు. ప్రభుత్వం పరీక్షా కేంద్రాల వద్ద మంచినీటి వసతి కల్పించడం, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదు.

# కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు

(మొదటి పేజీ తరువాయి..)సాగు చేశారు. అత్యధికంగా వరి 1.30 లక్షల ఎకరాల్లో వేశారు. ధాన్యం దిగుబడి 2.97 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అంచనా వేసి 253 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,25,672 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఐకేపీ ద్వారా 54 కేంద్రాల్లో 25,618 మెట్రిక్ టన్నులు, 184 సింగిల్ విండో కేంద్రాల ద్వారా 91,758 మెట్రిక్ టన్నులు, పది డీసీఎంస్ కేంద్రాల ద్వారా 4,622 మెట్రిక్ టన్నులు, నాలుగు మెప్మా కేంద్రాల ద్వారా 1,958 మెట్రిక్ టన్నులు మూడు మార్కెట్ యార్డుల ద్వారా 1,715 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. 18,514 మంది రైతుల నుంచి రూ.246.32 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయగా 10,078 మంది రైతులకు రూ.119.62 కోట్లు చెల్లించారు.

# దాడి చేయడం హేయమైన చర్య



(మొదటి పేజీ తరువాయి..)మహమ్మద్ మజీద్ భువనగిరి లోక్ సభ కన్వీనర్ అంతటి హరి ప్రసాద్ గౌడ్, నల్లగొండ లోక్ సభ కన్వీనర్ మొహమ్మద్ అఫ్జల్, చేవెళ్ల లోక్ సభ కన్వీనర్ బర్క కృష్ణ యాదవ్ గారు, క్రమ శిక్షణ సంఘం సభ్యులు చంద్రశేఖర్, సనత్ నగర్ నాయకులు జైసింగ్ జాదవ్, సేరిలింగంపల్లి నాయకులు తేజ, ఫేయాజ్, రాకేష్ సింగ్ మరియు పి ఆర్ ఓ సయ్యద్ గఫార్ తదితర నాయకులు అఫిసు బెరర్లు తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా హత్యకు రేవంత్ రెడ్డి కుట్ర



(మొదటి పేజీ తరువాయి..)ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ మాకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేసిన పథకాలు, కార్యక్రమాల గురించి వివరిస్తుంటే కొంతమంది నా ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మేం పెట్టుకున్న సభ ద్వారా సీఎం మాకు ఇచ్చిన హామీని అడగాలని అనుకున్నాం. రెడ్డిసభకు మా పార్టీలో ఉన్న రెడ్డి నాయకులకు అందరిని పిలిచాము. ఎవరైతే నా మీద దాడికి పాల్పడ్డారో వారి విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇదిలావుంటే అడ్డదిడ్డంగా మాట్లాడిన మంత్రి మల్లారెడ్డికి తగిన శాస్తి జరిగిందని వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులపై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతుల భూములు రాజ్యాంగబద్దంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ల్యాండ్ పూలింగ్ జీవో ఎందుకు రద్దు చేస్తలేరో ప్రజలకు సమాధానం చెప్పాలని నాయిని పేర్కొన్నారు. భూములు ఇవ్వడానికి రైతులెవరూ ముందుకు రావడం లేదన్నారు. సాయంత్రం లోపు ల్యాండ్ పూలింగ్ జీవో వెనక్కి తీసుకోకపోతే రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. వీళ్ళు ఎమ్మెల్యేలు కాదని.. ల్యాండ్ బ్రోకర్లన్నారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే మా నాయకులను అరెస్ట్ చేస్తారా అని నాయిని ప్రశ్నించారు.

# వచ్చేది బిజెపి ప్రభుత్వమే

## డబుల్ ఇంజిన్‌తోనే గ్రోత్

(మొదటి పేజీ తరువాయి..)పెరిగిపోయాయని, ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ నియంతపాలనను సాగిస్తున్నారని మండపడ్డారు. ఫాం హౌజ్‌లో ఉండి పరిపాలనను సాగిస్తున్న కేసీఆర్ దేశంలో మార్పు తీసుకొస్తాననడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. త్వరలో కేసీఆర్ అక్రమాల గుట్టు బయటకు వస్తుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని, బీజేపీ అధిష్టానం ఏర్పాటు చేసిన పార్లమెంట్, నియోజకవర్గం, మండల స్థాయి కమిటీలు, కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ఖజానాను తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రధాని మోదీపై సీఎం కేసీఆర్ తన స్థాయిని మరిచి చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో టిఆర్‌ఎస్‌ను ఓడించడం ఖాయమని వ్యాఖ్యానించారు.ప్రధాని మోదీ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కోసం రూ.వేల కోట్లు వెచ్చిస్తున్నారని తెలిపారు. కేంద్రం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తుందని, ఆ విషయాన్ని బీజేపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు.



## మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం విజయవంతం

**జిల్లా యెస్.పి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్**

**మెదక్, మే 30 (అక్షర వెలుగు):** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా యెస్.పి రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామానికి చెందిన గుర్రాల సుజాతకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన భర్త గత మూడు సంవత్సరాల నుండి మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తు ఇష్టం వచ్చినట్లు కొడుతున్నాడని ఈ విషయాన్ని తన తల్లి ఊరి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడినా కానీ తను ఎవరి మాట వినటం లేదని తన వల్ల తమకు ప్రాణభయం ఉన్నదని కావున మాకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం నర్సాపూర్ యెస్.ఐకి సూచనలు చేయటం జరిగింది. అలాగే నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన అబ్బుగారి యాదగిరి తాను వికలాంగుడనని తమకు నారాయణపూర్ సర్వే నెం62/1/45 లో 25 గుంటల భూమి తాత ముత్తాతల కాలం నుండి ఉన్నదని తన తండ్రి బ్రతికి ఉన్నంత కాలం అట్టి భూమిలో పంట పండించుకుని జీవించినామని, తన తండ్రి మరణించాక కొన్ని నెలలు అట్టి భూమి వద్దకు వెళ్లలేదని ఇదే అదునుగా భావించిన మా గ్రామానికే చెందిన కొందరు వ్యక్తులు వారి కబ్జాలోకి తీసుకుని ఇదేంటని అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని కావున తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని నర్సాపూర్ ఎస్.ఐ. గారికి సూచనలు చేయటం జరిగింది. సోమ వారం జిల్లా నలుమూలల నుండి పలు ఫిర్యాది దారులు రావడం జరిగినది.

## మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభం

**మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, మే 30 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం బండ లేమూర్ మరియు చెన్నారెడ్డి గూడ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంచాల జెడ్ పి టి సి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి చెన్నారెడ్డి గూడ పాఠశాల అభివృద్ధిలో భాగంగా జిల్లా పరిషత్ నిధుల నుండి 75 వేల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలోని రన్నింగ్ వాటర్ మరియు టాయిలెట్స్ పనులకు సోమ వారం ప్రొసిడింగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డిని గ్రామస్తులు, పాఠశాల కమిటీ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, బండ లేమూర్ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్, చెన్నారెడ్డి గూడ సర్పంచ్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్‌లు సొంతోష సత్యం, పరమేష్, ఎంపిటిసిలు మధు సుధన్ రెడ్డి, పరంగా, వార్డు మెంబర్లు జనార్ధన్, ఆరుట్ల ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ జెనిగా వెంకటేష యాదవ్, బండ లేమూర్ ఎస్ ఎం సి, చైర్మెన్ మునిరజు, వైస్ చైర్మన్ వెంకటమ్మ, చెన్నారెడ్డి గూడ హై స్కూల్ చైర్మెన్ స్కై లాబ్, ప్రేమరి స్కూల్ చైర్మెన్ శ్రీనివాస్, చెన్నారెడ్డి గూడ నాయకులు వంగల కృష్ణ,పెంటయ్య, బగ్గరములు, రాములు, లాష్మణ, రాములు, అధికారులు ఎంపిడిఓ శ్రీనివాస్, వెంకటరెడ్డి, ఏ ఈ, సాయి నాథ్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ రాజ్య లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు రాములు నాయక్, ఎం ఈ ఓ, నర్సింహ, శ్రీకాంత్, ఎం ఎన్ ఆర్ యువసేన టీం సభ్యులు ,గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) గెలుపు ఖాయం

**ఉడుతల ప్రవీణ్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం, మే 30 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) యూత్ ఫోర్స్ ఏర్పాటు ఒక్కరి తో మొదలై రోజు రోజుకీ నేటికీ లక్షల సంఖ్యలో బంటి యూత్ ఫోర్స్ ఏర్పడిందని, తెరాస మండల నాయకులు ఉడుతల ప్రవీణ్ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని సీఎం సహాయ నిధులను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు చేరే విధంగా వాళ్ల ఇంటికే వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం సంతోషకరమని వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుమార్ రెడ్డి తమదైన శైలిలో వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పేదల పక్షాన నిరంతరం పోరాడే ఏకైక వ్యక్తి అని కొనియాడారు. ఎంతోమంది అనారోగ్యాల పాలై కనీసం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం స్తోమత లేని ఎన్నో నిరుపేద కుటుంబాలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్నారని, అటువంటి వారిని గుర్తించి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి అందుతుందని వారి ఆదేశాల మేరకు ప్రతి గడపగడపకు వెళ్లి ఇవ్వడం సంతోషంగా ఉందని బంటి తెలియజేశారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని కడా ఖండిగా తెలియజేశారు.

## కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు

**కుమ్మర సంఘం రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు ఆడాల గణేష్**



**ఇబ్రహీంపట్నం, మే 30 (అక్షర వెలుగు):** యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన అడాల గణేష్‌ని కుమ్మరి సంఘం రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షునిగా కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు ప్రకటించారు. అనంతరం కుమ్మరి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జయంత్ రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేష్, కోశాధికారి ఆమంచి రాజలింగం, కుమ్మర సంఘం రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా ఆడాల గణేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా కుమ్మరి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆడాల గణేష్ మాట్లాడుతూ, ముందుగా తనపై నమ్మకం ఉంచి, తనను గుర్తించి బాధ్యతాయుతమైన ఈ పదవినినప్పజెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు మరియు ఇతర కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరులకు కుమ్మరి సారె ఎలక్ట్రిక్ యంత్రాలు, పనిముట్లు రాష్ట్ర ప్రభుత్వం అందించిందని, సంక్షేమ పథకాలుతో రాష్ట్రం సస్యశ్యమలంగా ఉందని అన్నారు. అభివృద్ధికి తోడ్పడుతూ, కుమ్మర యువతను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జయంత్ రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేష్, కోశాధికారి ఆమంచి రాజలింగం, ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య, కుమ్మర నాయకులు కాసుల వెంకటేష్, జిల్లెల్ల శంకరయ్య, సుభాష్, అశోక్, మోహన్, బాల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతులమీదుగా అందచేత



**అందోల్, మే 30 (అక్షర వెలుగు):** అందోల్ నియోజవర్గం రాయికోడ్ మండల్ సింగీతం గ్రామానికి చెందిన పడకండి అవినాష్ కూతురు చికిత్స కొరకు 2,50,000/- LOC చెక్కును స్థానిక అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నిరంజన్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు మారు అలీ, మండల యువ నాయకుడు ప్రశాంత్ పటేల్, నాయకుడు ఆగమయ్య పాల్గొన్నారు.

## పేదవాడి ఖాతాలో 15 లక్షలు వేసేదెప్పుడో

**ప్రధాని మోడీకి జగ్గారెడ్డి ప్రశ్న**



**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలను ఎప్పుడు వేస్తారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. డబ్బులు జమచేసే వరకు తాము ఇలానే ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ వచ్చినప్పుడు తెలంగాణ అభివృద్ధికి స్పెషల్ ప్యాకేజి అడిగే ప్రయత్నం చేసారా? అని బండి సంజయ్‌ని ప్రశ్నించారు. బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొడుతుంటే..ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు. రాష్టాన్ని కేసీఆర్, దేశాన్ని మోదీ అప్పుల పాలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని, హిందు, ముస్లిం, క్రైస్తవుల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.

## పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఏపీ, తెలంగాణ మత్స్యకారులు

**నల్లగొండ, మే 30 (అక్షర వెలుగు):** నల్గొండ జిల్లా కృష్ణానది వద్ద తెలుగురాష్ట్రాల మత్స్యకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్ ప్రాంతంలోని కృష్ణానది వద్ద ఈ ఘటన జరిగింది.తెలంగాణ, ఏపీ మత్స్యకారులు పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. రింగ్ వలలు వేయొద్దంటూ నల్గొండ జిల్లా మత్స్యకారులు డిమాండ్ చేశారు. అయితే ఏపీ మత్స్యకారులు మొండిగా రింగ్ వలలు వేస్తున్నారంటూ ఆందోళన చేపట్టారు. కృష్ణానది వద్ద ఏపీ మత్స్యకారులతో తెలంగాణ మత్స్యకారుల వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో తెలంగాణ మత్స్యకారులను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారు: బండి



**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు)ఎ):** కేంద్రం నిధులను దారిమళ్లిస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. అలాగే తెలంగాణలో ఉచిత విద్యుత్ పేరిట స్కాం జరుగుతుందన్నారు. డిస్కంలను నష్టాల్లోకి నెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. కమిషన్ల కోసం కేసీఆర్ కక్కుర్తిపడుతున్నారని విమర్శించారు. రూ.3 యూనిట్ విద్యుత్‌ను రూ.6కు కొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ అబద్దాలతో కాలం గడిపేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలు అప్పులతో రాష్ట్రం దివాళా తీసిందన్నారు.

## మల్లారెడ్డిపై దాడి కేసులో ఇద్దరిపై కేసులు



**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** మంత్రి మల్లారెడ్డిపై దాడికి ప్రయత్నించినవారిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మల్లారెడ్డిపై దాడికి యత్నించినవారిని గుర్తించి, కేసు నమోదు చేయాలని టీఆర్ఎస్ నాయకులు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా సోమశేఖర్‌రెడ్డి, హరివర్ధన్‌రెడ్డిలను ప్రధాన నిందితులుగా పోలీసులు గుర్తించారు. వీరిపై 341, 352, 504, 506, 147, 144 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వీరంతా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఫాలోవర్స్‌గా భావిస్తున్నారు. ఈ ఇద్దరితోపాటు మరికొంతమంది కూడా ఉన్నారని, త్వరలోనే వారిని గుర్తించి, కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## మల్లారెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం

**రేవంత్‌పై విమర్శలు సరికాదు: మల్‌రెడ్డి**

**హైదరాబాద్, మే 30 (అక్షర వెలుగు):** నా హత్యకు రేవంత్ రెడ్డి కుట్ర చేశారని అంటూ తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఘాటుగా స్పందించారు. అవి అర్ధరహితమైన వ్యాఖ్యలని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న రేవంత్ రెడ్డి గురించి ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని సూచించారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందక ఆగ్రహానికి గురైన సామాన్య ప్రజలే.. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ వద్ద జరిగిన సభలో ఈ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. 'ఇది మంత్రి మల్లారెడ్డిపై జరిగిన వ్యక్తిగత దాడి కానే కాదు.. దీన్ని మేం సీఎం కేసీఆర్ పై జరిగిన దాడిగానే పరిగణిస్తున్నాం' అని మల్ రెడ్డి రంగారెడ్డి కామెంట్ చేశారు. కొంతమంది విద్యార్థులు, నిరుద్యోగులు మంత్రి మల్లారెడ్డిని నిలదీశారు. మా ఉద్యోగాలు ఏమైనై ? మా నిరుద్యోగ భృతి ఏమైంది ? రైతులకు ఇచ్చిన హామీలు ఏమైనై ? అని ప్రశ్నించారు. ఇవన్నీ అడిగే సరికి మల్లారెడ్డి మాట మార్చారు. నిరసనకారులు కుర్చీలు, నీళ్ల బాటిళ్లను విసిరారు. తనను చంపడానికే వాళ్లొచ్చారని మల్లారెడ్డి అనడం సరికాదు. నిజంగానే చంపడానికి వచ్చి ఉంటే.. కత్తులు, తుపాకులు తీసుకొచ్చేవారు. నీళ్ల బాటిళ్లతో ఎవరైనా చంపడానికి వస్తారా ?' అని ఆయన పేర్కొన్నారు. మల్లారెడ్డి ముఖ్యమంత్రి ప్రతినిధిగా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. కాబట్టి ఈ దాడిని మేం సీఎం కేసీఆర్ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని చెప్పారు. మల్లారెడ్డికి మొత్తం సబ్జెక్టు తెలియదు. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో కూడా తెలియదు. సబ్జబెక్టు లేకుండా వచ్చి మాట్లాడి మల్లారెడ్డి అభాసుపాలైెందు. ఈ ప్రభుత్వంపై ఉన్న కోపాన్ని మల్లారెడ్డిపై ప్రజలు చూపించారు. రాష్ట్రంలో ఎక్కడ టీఆర్ఎస్ మీటింగ్ పెట్టినా ఇదే విధమైన తిరుగుబాటు ఎదురవుతుందనే సందేశాన్ని ఈ ఘటన ద్వారా ప్రజలు ఇచ్చారని మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.

## కార్పోరేట్ స్థాయిలో పాఠశాలల అభివృద్ధి మన ఊరు- మన బడి కింద 7 వేల కోట్లు ఖర్చు

**వెల్లడించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్**



**మహబూబ్‌నగర్, మే 30 (అక్షర వెలుగు):** మన ఊరు- మన బడి కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా తీర్చిదిద్దుతున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని రామయ్య బౌలి పాఠశాలలో 27.87 లక్షల రూపాయలతో మన ఊరు మన బస్తి కింద చేపట్టనున్న పాఠశాల కిచెన్ సెడ్, టాయిలెట్, కాంపౌండ్ వాల్ ఆధునీకీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దేందుకు మన ఊరు- మన బడి కింద పనులు చేపట్టామన్నారు. 3 సంవత్సరాలలో ప్రతి పాఠశాలను బాగు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో రామయ్య బౌలి ప్రాంతం చాలా వెనకబడి ఉండేదని ,శిల్పారామం,ట్యాంక్ బండ్ అభివృద్ధి వల్ల ఇప్పుడు అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మన ఊరు- మన బడి కింద చేపట్టే పనులు దుర్వినియోగం కాకూడదని, పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మూడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కె.సి. నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, ఆర్డీఓ అనిల్, డీఈఓ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అసవరమైన పంటలు పండించాలి

**కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నా కెసిఆర్ ఆదుకుంటున్నారు**

**వానాకాల పంటసాగు వర్క్‌షాపులో మంత్రి నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్, మే 30 (అక్షర వెలుగు):** దేశానికి అవసరమైన పంటలు పండించే స్థాయికి తెలంగాణ రైతులు ఎదుగాలని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తలు అందించే సలహాలు, సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని కోరారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ రైతులకు అండగా నిలిచిందన్నారు. కేంద్రం తీరు రైతులను నిండా ముంచేలా ఉందని మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వానాకాలం సాగుకు సంబంధించిన రెండు జిల్లాల వర్క్‌షాప్ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులను కేంద్రం పట్టించుకోవడం లేదని అన్నారు. నల్ల చట్టాలను కాంగ్రెస్ తెస్తే..బీజేపీ అమలు చేస్తోందన్నారు. రైతాంగంపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే మద్దతుధర చట్టం చేయాలన్నారు. 2 లక్షల రుణమాఫీ..కాంగ్రెస్ జూటా మాట అన్నారు. వర్షాకాలం పంటపై రైతులకు ఎలాంటి షరతులు లేవన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో తెలంగాణను మించిన మొనగాడు లేడని, ఎవరైనా ఉన్నట్లు చూపితే తాము అనుసరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో మార్కెటింగ్ అనాలసిస్, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, ఈ సంస్థ ప్రపంచ స్థాయిలో పండుతున్న పంటలను విశ్లేషించి మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను ఆ తర్వాత సీజన్‌కు సిఫారసు చేస్తుందన్నారు. ఈ సంస్థలను అనుసరించి రైతులు పంటలు సాగు చేస్తే వ్యవసాయం మరింత లాభసాటిగా మారుతుందన్నారు. ప్రస్తుత సీజన్‌లో పత్తి, ఆయిల్ ఫాం, నూనె గింజల పంటలకు డిమాండ్ ఎక్కువ ఉందని, ఈ పంటలు సాగు చేస్తే లాభసాటిగా ఉంటుందని రైతులకు వివరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయం అంటే ఏమిటో తెలియని వ్యక్తి ప్రధాన మంత్రిగా ఉన్నారని, ఆయనకు ఏ ఒక్క విషయంపైనా అవగాహన లేదని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అదనపు కార్యదర్శి రాజీవ్ గాంధీ హన్మంతు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాబ్‌స్కాప్ చైర్మన్ కొండూర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.




# చలన చిత్రం

## ఇంటర్వ్యూలో ఏడ్చేసిన కృతిశెట్టి

'ఉప్పెన' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన మంగళూరు బ్యూటీ కృతిశెట్టి తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ ఆ తర్వాత 'శ్యామ్ సింగ రాయ్', 'బంగార్రాజు' సినిమాలతో హ్యాట్రిక్ హిట్ కొట్టేసింది. ప్రస్తుతం కృతి శెట్టి రామ్‌తో నటించిన 'ది వారియర్' చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే కాకుండా సుధీర్ బాబుతో 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి', నితిన్ సరసన 'మాచర్ల నియోజకవర్గం' సినిమాలు చేస్తోంది. కాగా తాజాగా తమిళనాట జరిగిన ఓ ఇంటర్వ్యూలో కృతిశెట్టి కన్నీళ్లు పెట్టుకుంది. యాంకర్ల ప్రవర్తన చూసి ఇంటర్వ్యూలో ఏడ్చేసింది బేబమ్మ. ఇంటర్వ్యూ జరుగుతుండగా ఇద్దరు యాంకర్లు కృతిశెట్టిని ప్రశ్నలు అడిగేందుకు ఒకరికొకరు పోటీ పడ్డారు. తర్వాత ఒకరిపై ఒకరు కేకలు వేసుకుంటూ కృతిశెట్టి ఎదుటే గొడవకు దిగారు. అంతేకాకుండా ఒక యాంకర్ మరో యాంకర్‌ను కొట్టాడు. దీంతో ఏం జరుగుతుందో తెలియని బేబమ్మ భయపడిపోయింది. అయితే ఆ తర్వాత అది ప్రాంక్ అని చెప్పడంతో ఊపిరి పీల్చుకుని నవ్వింది కృతిశెట్టి. పైకి నవ్వినా ఆపై దుఃఖం ఆపుకోలేక లైవ్‌లోనే ఏడ్చేసింది. కొద్దిసేపు తర్వాత ఆమెకు సర్దిచెప్పిన యాంకర్లు.. ఎందుకు ఏడ్చారు, ఏమైంది అని ప్రశ్నించారు. దానికి ఎవరైన హార్డ్‌గా మాట్లాడితే తట్టుకోలేను, భయం వేస్తుంది అని చెప్పుకొచ్చింది 18 ఏళ్ల కృతిశెట్టి. అయితే ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ వీడియోపై నెటిజన్లు, అభిమానులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు.





## జోన్ స్నోని కాపీ కొట్టిన ఏజెంట్ అఖిల్

అక్కినేని అఖిల్ కమర్షియల్ హిట్ కోసం చాలా రోజులుగా ఎదురుచూస్తున్నాడు. కెరీర్ ఆరంభం నుంచి వరుస ఫ్లాపుల్లో ఉన్న అఖిల్‌కు 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' మూవీ కాస్త ఊరటనిచ్చింది. కానీ ఈ చిత్రం అఖిల్‌కు మాత్రం కమర్షియల్ హిట్‌ను అందించలేకపోయింది. దాంతో ఈ సారి ఎలాగైనా బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టాలని సురేందర్ రెడ్డితో చేతులు కలిపాడు. ప్రస్తుతం వీరిద్దరి కాంబోలో 'ఏజెంట్' చిత్రం తెరకెక్కుతోంది. దీని కోసం అఖిల్ డిఫరెంట్‌గా మేకోవర్ అయినట్లు గతంలో విడుదలైన పోస్టర్స్‌ను బట్టి అర్థమవుతోంది. కండలు తిరిగిన దేహంతో అఖిల్ సీక్రెట్ ఏజెంట్ గా ఈ చిత్రంలో కనిపించనున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ మనాలీలో జరుగుతోంది. హై ఓల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. కాగా అఖిల్ షూటింగ్ సమయంలో దిగిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. మంచు పర్వతాల్లో మొహం నిండా గాయాలతో ఉన్న ఈ ఫోటోలను చూస్తుంటే భారీ యాక్షన్ ఎపిసోడ్ ఉండనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఇందులో అఖిల్ గెటప్ కు ఇప్పుడు కాపీ మరక అంటింది. బ్యాక్ గ్రౌండ్ లో పర్వతాలు , గిరజాల జుట్టు, పోనీటైల్‌తో స్టైలిష్ గా కనిపిస్తున్న అఖిల్ .. 'గేమ్ ఆఫ్ థ్రోన్' హీరో జోన్ స్నోని గుర్తు చేస్తున్నాడు. ఈ హీరో కూడా సరిగ్గా ఇలాగే.. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్ లో ఊల్ కోట్ ధరించి కనిపిస్తాడు. చిన్నపాటి మార్పు తప్ప ఇద్దరి గెటప్స్ లో పెద్దగా మార్పులేమీ లేవని సోషల్ మీడియాలో టాక్స్ వినిపిస్తున్నాయి. ఏజెంట్ అఖిల్ .. జోన్ స్నోని కాపీ కొడుతున్నాడా అని చర్చించుకుంటున్నారు. హాలీవుడ్ సూపర్ హిట్ 'బోర్న్' సిరీస్ ఆధారంగా రూపొందుతోన్న ఏజెంట్.. మరో హాలీవుడ్ సినిమాలోని హీరోని కాపీకొట్టడం ఏంటనే ప్రశ్న లేవదీస్తున్నారు. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అగస్టు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## త్రివిక్రమ్ సినిమాలో మహేశ్ డ్యూయల్ రోల్

### చిత్ర నిర్మాణంపై జోరుగా ఊహాగానాలు

సూపర్ స్టార్ మహేశ్ బాబు ఇటీవల 'సర్కారువారి పాట' చిత్రం విజయంతో మంచి ఊపు మీదున్నాడు. సినిమా రికార్డు కలెక్షన్స్ రాబట్టి.. అభిమానుల్ని ఖుషీ చేసింది. ఇక మహేశ్ తదుపరి చిత్రంపై అంతటా ఆసక్తి నెలకొంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో.. మహేశ్ కెరీర్ లో 28వ చిత్రంగా విశేషాన్ని సంతరించుకుంది. ఈ చిత్రానికి 'అర్జునుడు' అనే పవర్‌ఫుల్ టైటిల్ ను ఖాయం చేయబోతున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 28 లో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయబోతున్నట్టు సమాచారం. ఇదో పీరియాడిక్ డ్రామా అని, ఫ్లాష్ బ్యాక్‌లోనూ, వర్తమానంలోనూ ఆ రెండు పాత్రలు కనిపిస్తాయని టాక్. జూలై నెల్లో సినిమా సెట్స్ పైకి వెళ్ళబోతోందని సమాచారం. మొదట ఒక ఫైట్ సీన్ తో షూటింగ్ ప్రారంభం కానుంది. రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో సీన్ చిత్రీకరణ జరుపుకోనుంది. 'కొడుకు దిద్దిన కాపురం'చిత్రంలో తన కెరీర్ లోనే తొలిసారిగా ద్విపాత్రాభినయం చేశాడు. విడిపోయిన తల్లిదండ్రుల్ని కవల పిల్లలైన మహేశ్ బాబు ద్వయం కలుపుతుంది. అప్పట్లో ఆ సినిమా సూపర్‌హిట్ గా నిలిచింది. మళ్ళీ ఇన్నాళ్ళకు .. మహేశ్ సూపర్ స్టార్ అయ్యాకా మరోసారి ద్విపాత్రాభినయం చేయనుండడం విశేషం. 'అతడు, ఖలేజా' చిత్రాల తర్వాత మహేశ్, త్రివిక్రమ్ కలయికలో రానున్న ఈ మూడో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలని త్రివిక్రమ్ ప్లాన్. 'అరవింద సమేత, అల వైకుంఠపురములో' చిత్రాలతో త్రివిక్రమ్ వరుసగా బ్లాక్ బస్టర్స్ అందుకున్న నేపథ్యంలో 28 చిత్రంపై రెట్టింపు హైపు క్రియేట్ అయింది.



## అనుష్కను వెన్నాడుతున్న వెయిట్ సమస్య

అందుకే ఆలస్యం అవుతోన్న సినిమాలు

బ్యూటీ అనుష్క శెట్టి నిత్యం యోగా చేసి.. తన శరీరాన్ని ఎప్పుడూ ఫిట్‌గా ఉంచగలిగే ఆమెకు.. ఎప్పుడైతే 'సైజ్ జీరో' అనే సినిమాలో నటించిందో అప్పటి నుంచి కష్టాలు వెంటాడుతునే ఉన్నాయి. పాత్ర పరంగా ఆ సినిమాలో ఆమె కొన్ని కిలోల వెయిట్ పెరిగింది. ఆ తర్వాత దాన్నుంచి బైటికి రావడానికి నానా తంటాలు పడుతోంది. ఇప్పటికీ స్వీటీని ఆ సమస్య వెంటాడుతునే ఉంది. దీని కారణంగా ఈ నెల్లోనే సెట్స్ పైకి వెళ్ళాల్సిన ఒక సినిమా వాయిదా పడింది. .పి.మహేశ్ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కాలి. అయితే అనుష్క వెయిట్ లాస్ అవ్వాల్సిన కారణంగా సినిమా మరో రెండు నెలలు లేట్ గా సెట్స్ పైకి వెళ్ళబోతోంది. ఈ సినిమాలో ఆమె నటించాలంటే స్లిమ్‌గా మారాల్సిందే. నిజానికి 'సైజు జీరో' తర్వాత నటించిన 'భాగమతి', 'నిశ్శబ్దం' చిత్రాల్లో ఆ ముద్దుగుమ్మ ఎప్పటిలా బొద్దుగుమ్మలానే కనిపించింది. అనుష్క ఈ సమస్య నుంచి బైటపడడం అంత సులభం కాదు. కఠోరమైన కసరత్తులు, దానికి కావల్సిన డైట్ మెయిన్‌టెయిన్ చేయాలి. అప్పుడే ఆమె కొత్త సినిమాలోని పాత్రకు సరిపోగలదు. ఆమె కచ్చితంగా మళ్లీ ఫిట్ నెస్ ఫ్రీక్ అనిపించుకుంటుందని నిర్మాతలు కాన్ఫిడెంట్ గా ఉన్నారు. నిజానికి కొన్నేళ్ళ క్రితం బ్యాక్ పెయిన్ కారణంగా అనుష్క జిమ్ లో ఎక్కువ సమయం ప్రాక్టీస్ చేయలేకపోయింది. దాంతో ఆస్ట్రేలియాలోని ఓ ఫేమస్ మెడికల్ సెంటర్ లో నేచురోపతిక్ ట్రీట్ మెంట్ తీసుకుంది. అయినా ఇప్పటికీ ఆ సమస్య తీరకపోవడంతో .. మళ్ళీ ఆర్గానిక్ ట్రీట్‌మెంట్‌నే ఆశ్రయించబోతోంది.



## మేజర్ చిత్ర ప్రమోషన్‌లో మహేశ్ బాబు




అడివి శేష్ హీరోగా నటించిన 'మేజర్' చిత్ర ప్రమోషన్స్ కోసం సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా రంగంలోకి దిగారు. 'మేజర్' సినిమా టికెట్ల కోసం మహేశ్ బాబు కూడా లైన్‌లో నిలబడ్డారు. ప్రస్తుతం 'మేజర్' టీమ్‌తో కలిసి మహేశ్ బాబు చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. 26/11 హీరో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'మేజర్'. మహేశ్ బాబు జీఎంబీ ఎంటర్ టైన్‌మెంట్, ఏ ప్లస్ ఎస్ మూవీస్ తో కలిసి సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా భారీగా నిర్మించింది. శశి కిరణ్ తిక్కా దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం తెలుగు, హిందీ, మలయాళం భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా జూన్ 3న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ వినూత్నంగా ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సినిమాకు సంబంధించి.. ఫస్ట్ టైమ్ ముందుగా సినిమాను ప్రదర్శించి ఆ తర్వాత ప్రీరిలీజ్ వేడుక నిర్వహిస్తుండటం విశేషం. కొన్ని రోజులుగా పలు ఏరియాల్లో హీరో అడివి శేష్‌తో కలిసి చిత్రయూనిట్ ఇలా ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. తాజాగా చిత్ర ప్రమోషన్స్ కోసం మహేశ్ బాబు కూడా రంగంలోకి దిగి.. అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకుముందెన్నడూ లేని విధంగా.. మహేశ్ బాబు ఈ సినిమా టికెట్స్ కోసం లైన్‌లో నిలబడ్డారు. ఈ చిత్రానికి నిర్మాత అయిన మహేశ్ బాబు.. యూట్యూబర్, డిజిటల్ క్రియేటర్ అయిన నిహారిక ఎన్‌ఎమ్ తో కలిసి వినూత్నంగా ఓ వీడియోని రూపొందించారు. ఈ వీడియోలో నిహారిక.. ఇది 'మేజర్' సినిమా లైనేనా అంటూ టికెట్ కౌంటర్ వద్ద నిలబడి ఉన్న క్యూని ప్రశ్నించి.. వరుసలో నిలబడగా.. ఆ తర్వాత వచ్చిన వారంతా.. ఆమె కంటే ముందు నిలబడుతుంటారు. అలా వచ్చే వారిలో అడివి శేష్ కూడా ఉన్నారు. అదేంటని అడవి శేష్‌ని నిహారిక ప్రశ్నించగా.. వారిద్దరి మధ్య గొడవ మొదలవుతుంది. అప్పుడే మహేశ్ కూడా వచ్చి క్యూలో నిలబడతారు. మహేశ్‌ని చూసి నిహారిక ఆశ్చర్యపోతుంది. అనంతరం మహేశ్ వెనక్కి తిరిగి.. మా ఫ్రెండ్స్‌ని కూడా పిలవవచ్చా.. అని అడగ్గా.. నిహారిక ఓకే అంటుంది. అప్పుడే మహేశ్‌ని మీ ఫోన్ నెంబర్ అని అడుగుతుంది. ఈలోపు మహేశ్ అక్కడి నుండి వెళ్లిపోవడంతో.. అడివి శేష్ కలగజేసుకుని.. నా నెంబర్ ఇవ్వమంటావా? అని అడుగుతారు. ఇలా ఈ వీడియో సాగింది. ప్రస్తుతం ఈ వీడియోకి మంచి స్పందన వస్తోంది.

## 2న అంటేసుందరరానికి ట్రైలర్ విడుదల




నేచురల్ స్టార్ నాని, మలయాళ స్టార్ హీరోయిన్ నజ్రియా నజీమ్ కలిసి జంటగా నటిస్తున్న చిత్రం 'అంటే సుందరానికీ..'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ జూన్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ప్రారంభించిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చింది. ఓ వీడియోను షేర్ చేస్తూ మూవీ ట్రైలర్‌ను జూన్ 2న రిలీజ్ చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'సరదా వ్యక్తులైన సుందర్, లీల కలిసినప్పుడు వినోదం కచ్చితంగా ఉంటుంది' అంటూ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. వీటితోపాటు నాని, నజ్రియాలకు సంబంధించిన ఫోటోలను షేర్ చేశారు. అంతేకాకుండా ఈ వీడియోలో 'చూసింది చాలు అవతల నాకు చాలా పని ఉంది త్వరగా చెప్పు' అని హర్ష వర్ధన్ చెప్పే డైలాగ్ నవ్విస్తుంది. ఈ గ్లింప్స్‌లో బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా బాగా ఆకట్టుకునేలా ఉంది. కాగా ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్, మూవీ పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com